## ఓటమి భయంతోనే సీతక్క విమర్శలు

**మూడు మండలాల ఎన్నికల ఇన్‌చార్జి సమ్మారావు**

వెంకటాపూర్, నవంబర్ 14 : వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోతాననే భయంతోనే ఎమ్మెల్యే సీతక్క బీఆర్‌ఎస్‌పై అసత్యపు ఆరోపణలు చేస్తున్నదని మూడు మండలాల ఎన్నికల ఇన్‌చార్జి సాంబారి సమ్మారావు అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లడుతూ సీఎం కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్‌ఎస్ ప్రభుత్వంతోనే ములుగు నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చెందిందని, జిల్లా అభివృద్ధికి సీతక్క చేసిందేమీ లేదన్నారు. నాగజ్యోతి కూడా ఆదివాసీ బిడ్డ అన్న విషయం మరిచి ఆమెపై ఆరోపణలు చేయడం తగదన్నారు. బయటి వాళ్లు వచ్చి ప్రచారం చేస్తున్నారని సీతక్క అంటున్నదని, రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీ ఎక్కడి వారని ప్రశ్నించారు. తాము తెలంగాణ వారిమేనని, వేరే రాష్ట్రాల నుంచి రాలేదన్నారు. ఇప్పటికైనా సీతక్క తన పద్ధతిమార్చుకోకపోతే ప్రజలు ఓటు ద్వారా బుద్ధి చెప్తారన్నారు. ఈ సందర్భంగా కేశవాపూర్, నారయణగిరిపల్లి, నర్సాపూర్ గ్రామాలకు చెందిన వివిధ పార్టీల కార్యకర్తలు 50 మంది బీఆర్‌ఎస్‌లో చేరగా వారిని పార్టీలోకి ఆహ్వానించారు. సమావేశంలో లింగాల రమణారెడ్డి, మల్క రమేశ్, గై అశోక్, బుర్ర సమ్మయ్యగౌడ్, ఆకిరెడ్డి వెంకట రామ్మోహన్ రావు, మందల శ్రీధర్‌రెడ్డి, పోశాల వీరమల్లు, కూరెళ్ల రామాచారి, మెడబోయిన అశోక్, జగన్‌మోహన్‌రావు, బాషబోయిన పోశాలు, పోరిక హర్జీనాయక్, సాద యాదగిరి, చింతిరెడ్డి ప్రసాద్‌రెడ్డి, ఎండీ అలీమియా, మధు, రాజేందర్, రాజుకుమార్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సాంబారి సమ్మారావు


వెంకటాపూర్ : పార్టీలో చేరిన వారితో కాకులమర్రి, సాంబారి సమ్మారావు


గోవిందరావుపేట : కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న పోచంపల్లి

# బీఆర్‌ఎస్‌లో భారీగా చేరికలు

- పార్టీలోకి 100 మంది కాంగ్రెస్, బీజేపీ ముఖ్య నాయకులు
- ఆహ్వానించిన కాకులమర్రి, సమ్మారావు

వెంకటాపూర్, నవంబర్ 14 : మండలంలోని నర్సింగాపూర్‌కు చెందిన కాంగ్రెస్, బీజేపీ ముఖ్య నాయకులు భారీగా బీఆర్‌ఎస్‌లో చేరారు. మంగళవారం గ్రామంలో మండల అధ్యక్షుడు లింగాల రమణారెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన బీఆర్‌ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశానికి పార్టీ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు, మండల ఎన్నికల ఇన్‌చార్జి సాంబారి సమ్మారావు హాజరయ్యారు. వారి సమక్షంలో వంద మంది చేరగా వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం కాకులమర్రి మాట్లాడుతూ వెంకటాపూర్ మండలం బీఆర్‌ఎస్‌కు వన్‌సైడ్‌గా మారిందని, ఇదే ఉత్సాహాన్ని పోలింగ్ బూత్ వరకు తీసుకెళ్లాలన్నారు. మరో పదహారు రోజులు ప్రతి కార్యకర్త కష్టపడి మండలం నుంచి అత్యధిక మెజార్టీని ఇచ్చి నాగజ్యోతిని గెలిపించాలని పిలుపునిచ్చారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ సముచిత స్థానం ఇచ్చి కాపాడుకుంటామన్నారు. 60 ఏళ్లు అధికారంలో ఉండి ప్రజలను విస్మరించిన కాంగ్రెస్‌కు ఓటు వేస్తే మళ్లీ అంధకారంలోనే మగ్గుతామన్నారు. ఎన్నికలు రాగానే కాంగ్రెస్ నాయకులు మాయమాటలు చెప్తూ, డబ్బు సంచులతో తిరుగుతూ ఓట్లు దండుకోవాలని చూస్తున్నారని, వారిని ఎవరూ నమ్మొద్దన్నారు. పార్టీలో చేరిన వారిలో పీ రాజేశ్, గాదె అరవింద్, సతీశ్, రత్నం సురేందర్, మారిపెల్లి దిలీప్, మూడు శ్రీధర్, కారుగంటి ప్రశాంత్, పీ నితిన్, ఇలవేణి ప్రశాంత్, గుండ్ల నరేశ్, తనుగుల అభినయ్, గాదె అశోక్, పీ తిరుపతి, టీ సుధాకర్, గాదె రవి, కుమారస్వామి, రాజు, ఎన్ చందర్, మారిపెల్లి పోచయ్య, జనగాం రఘుపతి, రవి, కారుగంటి గౌరయ్య, గాదె రాజేందర్, నరేశ్, గుండ్ల దేవేందర్, నరెడ్ల సాగర్, అజ్మీరా దేవ్ కుమార్ తదితరులున్నారు. కార్యక్రమంలో పొలం లక్ష్మణ్, పొలం తిరుపతి, ఎర్రబెల్లి గోపాలరావు, తక్కలపల్లి సుమన్ రావు, మల్క రమేశ్, తాటి కృష్ణ, గై అశోక్, బుర్ర సమ్మయ్య, మాడుగుల రమేశ్, కూరెళ్ల రామాచారి, లక్ష్మీ దశరథం, తండా రమేశ్, గొర్రె ఓదెలు తదితరులు పాల్గొన్నారు.

### పోచంపల్లి సమక్షంలో కాంగ్రెస్ సర్పంచ్

గోవిందరావుపేట : మండలంలోని రాఘవపట్నం గ్రామ కాంగ్రెస్ సర్పంచ్ దబ్బకట్ల లలితా రవీందర్ మంగళవారం బీఆర్‌ఎస్‌లో చేరారు. హనుమకొండలో ఎమ్మెల్సీ, ములుగు నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరగా వారికి ఆయన గులాబీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 30 జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ ములుగు అభ్యర్థి గెలుపు ఖాయమైందని అన్నారు. రాష్ట్రంలో బీఆర్‌ఎస్ అధికారంలోకి రాబోతున్నదని తెలుసుకున్న వివిధ పార్టీల నాయకులు పార్టీలో చేరుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ సూడి శ్రీనివాస్‌రెడ్డి, జడ్పీటీసీ తుమ్మల హరిబాబు, మండల పార్టీ అధ్యక్షుడు సాయిబాబు, గ్రామ అధ్యక్షుడు నగేశ్, ఆర్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ పిన్నింటి మధుసూదన్‌రెడ్డి, మాజీ కోఆప్షన్ మెంబర్ ఫకృద్దీన్, పున్నం చందర్ తదితరులు పాల్గొన్నారు.

# హోరెత్తుతున్న ప్రచారం

- ఇంటింటికీ వెళ్లి.. పథకాలు వివరించి..
- కారు గుర్తుకు ఓటేయాలని అభ్యర్థన
- నాగజ్యోతిని గెలిపించాలని విజ్ఞప్తి

ఏటూరునాగారం, నవంబర్ 14 : మండల కేంద్రంలోని 3, 6వ వార్డుతో పాటు ఆకులవారి ఘనపూర్‌లో మంగళవారం బీఆర్‌ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు గడపగడపకూ ప్రచారం చేశారు. కేసీఆర్ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలతో పాటు మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించారు. అన్ని వర్గాలకు అండగా ఉండేది కేవలం బీఆర్‌ఎస్ ప్రభుత్వమే అని, కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ప్రచారంలో మండలాధ్యక్షుడు గడదాసు సునీల్ కుమార్, కోఆప్షన్ సభ్యురాలు వలియాబీ, ఎంపీపీ అంతటి విజయ, శివాలయం కమిటీ చైర్మన్ తాడూరి రఘు, నాయకులు కుమ్మరి చంద్రబాబు, జాడి భోజారావు, సప్పిడి రాంనర్సయ్య, మాదిరి రామయ్య, ముంజ రాజేందర్, యాకయ్య, కొండాయి చిన్ని, ఇజాజ్, యాకయ్య, సద్దాం, అఫ్రిద్, బాసాని శేఖర్, కాత యాదగిరి, బట్టు రమేశ్, సంగం లక్ష్మి, తూరం పద్మ, బాబా, రాజయ్య, దన్నపునేని కిరణ్, సప్పిడి వెంకట్రాం నర్సయ్య, ఈసం స్వరూప, కొప్పుల నితిన్, శ్రీనివాస్, గొట్టె శ్రీను, ఈశ్వర్, శివరత్నం తదితరులు పాల్గొన్నారు.


ఏటూరునాగారం : ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

**తాడ్వాయిలో..**

తాడ్వాయి : అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం పని చేస్తున్న బీఆర్‌ఎస్‌ను ప్రజలు గెలిపించాలని నాయకులు ఓటర్లను కోరారు. మండలంలోని బయ్యక్కపేటలో గుర్రం సమ్మిరెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తలు, బీరెల్లి, కామారంలో నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి ఇంటికీ సంక్షేమ పథకం అందించిన ఘనత కేసీఆర్‌దే అన్నారు. ప్రజా సంక్షేమం కోసం పాటుపడే బీఆర్‌ఎస్‌ను ఆదరించి కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ములుగు బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలతో పాటు మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించారు. ప్రచారంలో కామారం గ్రామ కమిటీ అధ్యక్షుడు శేషగిరి, పత్తి గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**మంగపేటలో..**

మంగపేట : అన్ని వర్గాల సంక్షేమమే బీఆర్‌ఎస్ ధ్యేయమని రైతు సేవా సహకార సంఘం డైరెక్టర్ సిద్దంశెట్టి లక్ష్మణ్‌రావు, రైతుబంధు సమితి జిల్లా సభ్యుడు పచ్చా శేషగిరి రావు అన్నారు. కమలాపురంలోని పలు వార్డుల్లో వారు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరుగుతూ బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోలోని సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ములు గు ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రచారంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు తుక్కాని శ్రీనివాస్, కుర్బాన్‌అలీ, వసురాంనాయక్, ఈదునూరి రవీందర్, వెంకట్‌రెడ్డి, సుధాకర్, ఎల్లారెడ్డి, నాగేందర్, చందర్‌రావు, తిరుపతి, బాలకృష్ణ, చంద్రం, అనిల్, సాంబయ్య, తిరుపతమ్మ, శ్రీను, మధూకర్‌రెడ్డి, ప్రభాకర్, కళావతి, శేఖర్, శ్రీను, రాజేశ్, ఫిరోజ్‌ఖాన్ పాల్గొన్నారు.

**గోవిందరావుపేటలో..**

గోవిందరావుపేట : మండలంలోని ఆయా గ్రామాల్లో బీఆర్‌ఎస్ ప్రచారం హోరెత్తుతున్నది. బీఆర్‌ఎస్ ములుగు అభ్యర్థి బడే నాగజ్యోతి గెలుపును కోరుతూ మంగళవారం నాయకులు, ప్రజా ప్రతినిధులు మండలంలోని పస్రా, చల్వాయి గ్రామాల్లో ఇంటింటికీ తిరిగి కారు గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు. జడ్పీటీసీ తుమ్మల హరిబాబు, ఎంపీపీ శ్రీనివాస్‌రెడ్డి, మండల అధ్యక్షుడు సూరపనేని సాయికుమార్, బీఆర్‌ఎస్ జిల్లా నాయకురాలు భూక్యా సుమలత ఆధ్వర్యంలో ప్రభుత్వ పథకాలను వివరిస్తూ బడే నాగజ్యోతిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమాల్లో చల్వాయి సర్పంచ్ ఈసం సమ్మయ్య, నాయకులు నాంపూర్ణ, తాటికొండ శ్రీను, ఎంపీటీసీలు స్వరూప, సమన్వయ కమిటీ సభ్యుడు సురేందర్‌గౌడ్ పాల్గొన్నారు.


మంగపేట : కమలాపురంలో శ్రేణుల ఇంటింటా ప్రచారం


తాడ్వాయి : బయ్యక్కపేటలో ..


గోవిందరావుపేట : పస్రాలో సుమలత ప్రచారం

## కేసీఆర్ సభకు భారీ జనసమీకరణ చేయాలి

**నాలుగు మండలాల ఇన్‌చార్జి శ్రీనివాస్**

తాడ్వాయి, నవంబర్14 : ఈ నెల 24న ములుగు జిల్లా కేంద్రంలో జరిగే కేసీఆర్ బహిరంగ సభకు భారీ జన సమీకరణ చేయాలని ఆర్‌అండ్‌బీ కార్పొరేషన్ చైర్మన్, నాలుగు మండలాల ఎన్నికల ఇన్‌చార్జి మెట్టు శ్రీనివాస్ అన్నారు. మండలంలోని కామారంలో మంగళవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మండలం నుంచి భారీగా కార్యకర్తలు, ప్రజలను తరలించి సభను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఇంద్రారెడ్డి, ఏటూరునాగారం ఆత్మ చైర్మన్ దుర్గం రమణయ్య, మండలాధ్యక్షుడు దండుగుల మల్లయ్య, సలేందర్, పురుశోత్తం, శ్రీనివాస్‌రెడ్డి, మోహన్‌రావు, రాజశ్రీ, శివయ్య, వసంతరావు, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.


నాయకులతో మాట్లాడుతున్న మెట్టు శ్రీనివాస్

## పకడ్బందీగా ఓటరు స్లిప్పుల పంపిణీ

ములుగు టౌన్, నవంబర్ 14 : అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ప్రతి ఓటరుకు స్లిప్పులు పంపిణీ చేసేందుకు కార్యాచరణ సిద్ధం చేసినట్లు కలెక్టర్, ఎన్నికల అధికారి ఇలా త్రిపాఠి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల కమిషన్ మందుస్తుగా ఓటరు స్లిప్పుల పంపిణీకి నిర్ణయించిందని, పోలింగ్ కేంద్రాల వారీగా వాటిని ముద్రించినట్లు వివరించారు. బుధవారం నుంచి బీఎల్వోల ద్వారా ఇంటింటికీ చేరేలా పకడ్బందీ చర్యలు తీసుకున్నామన్నారు. స్లిప్పుల పంపిణీకి సంబంధించి బీఎల్వోలు ప్రతిరోజూ నివేదిక సమర్పించాలన్నారు. ఏమైనా సందేహాలుంటే ఎన్నికల రిటర్నింగ్ అధికారికి తెలపాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు.

## ఆరోగ్య మహిళా కేంద్రాన్ని వినియోగించుకోవాలి

ఏటూరునాగారం, నవంబర్ 14 : మండల కేంద్రంలోని ఆరోగ్య మహిళా కేంద్రాన్ని వినియోగించుకోవాలని వైద్యాధికారి సుమలత తెలిపారు. ప్రతి మంగళవారం అనేక వ్యాధులకు పరీక్షలు నిర్వహిస్తున్నామని, అవసరమైన మహిళల నుంచి రక్త నమూనాలు సేకరించి టీ హబ్‌కు పంపిస్తున్నామన్నారు. కొందరికి పరీక్షలు నిర్వహించి మందులు అందజేశామని, మరికొంత మందిని ములుగు జిల్లా వైద్యశాలకు సిఫారసు చేసినట్లు తెలిపారు. ఎలాంటి వ్యాధులున్న వారైనా ఈ కేంద్రానికి వచ్చి పరీక్షలు చేయించుకోవాలని సుమలత సూచించారు. కార్యక్రమంలో ఏఎన్‌ఎంలు, ఆశ వర్కర్లు వైద్యసిబ్బంది పాల్గొన్నారు.